News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :234 | ఖమ్మం | సోమవారం, సెప్టెంబర్ 28, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కొత్తగా 41 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

**నేటి నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**దరఖాస్తుకు రూ.లక్ష రుసుము**




హైదరాబాద్

క్యూర్ ఏరియా పరిధిలో 2బీ బార్లు 14, మిగిలిన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో 27 కలిపి మొత్తం 41 బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. రూ.లక్ష రుసుముతో ఈనెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. క్యూర్ ఏరియా, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు, మున్సిపాలిటీల్లో శివారు గ్రామాల విలీనంతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్తగా 2బీ బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. గ్రేటర్ హైదరాబాద్ జిల్లాలోని 2బీ బార్లకు రూ.44 లక్షలు, నిజామాబాద్ బోధన్ బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన 2బీ బార్లకు రూ.30 లక్షలు సంవత్సరానికి ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి వివరాలు 2లో..

## ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు

# మినహాయింపు..

- విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం
- తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు
- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత



## 'మేక్ ఇన్ ఇండియా'తో

# వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి

- చిప్స్ నుంచి ఆయుధాల వరకు.. ఇక్కడే తయారు చేయగలిగితే బయట కొనడం ఎందుకు?: రాజ్‌నాథ్ సింగ్
- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి




# బరాజ్‌ల పునరుద్ధరణ ఖర్చు సర్కారుదే!



- వ్యయం భరించేందుకు నిర్మాణ సంస్థల విముఖత
- తొలుత వ్యయం తామే భరించాలని సర్కారు యోచన
- ఆ తర్వాత నిర్మాణ సంస్థల నుంచి రికవరీకి చర్యలు
- మేడిగడ్డ 7వ బ్లాక్ తొలగించాలా? ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మార్చాలా?
- ప్రభుత్వ పరిశీలనలో రెండు ప్రత్యామ్నాయాలు
- వచ్చే వానాకాలం నాటికి అన్నారం, సుందిళ్లను సిద్ధం చేసే యోచన

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది! పునరుద్ధరణ ప్రక్రియలో మరింత జాప్యం జరగకుండా నివారించడానికి ప్రభుత్వం ఈ మేరకు యోచిస్తోంది. వాస్తవానికి బరాజ్‌ల పునరుద్ధరణ వ్యయాన్ని పూర్తిగా నిర్మాణ సంస్థలే భరించాల్సి ఉంటుందని వివరాలు 2లో..



# భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

# అల్లకల్లోలంగా సముద్రం అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

- ఎస్ఐఆర్ దుమారం మధ్య రాహుల్ ఎక్స్ పోస్టు
- సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలన్న ప్రియాంక గాంధీ
- సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించిన కపిల్ సిబల్



# ఆశలు రేకెత్తించిన సెప్టెంబర్ వానలు



- పదేళ్లలో అతి తక్కువ వానలు.. రుతుపవనాల సీజన్‌లో 17% లోటు వర్షపాతం
- రాష్ట్రంలో సగటు సాధారణ వర్షపాతం 74.06 సెం.మీ.. ప్రస్తుతం నమోదైంది 61.53 సెం.మీ.
- దక్షిణాది జిల్లాల్లో తీవ్ర లోటు.. జోగుళాంబ గద్వాలలో అత్యధికంగా 39% తక్కువ
- పంటల దిగుబడిపై నీలినీడలు..
- వర్షాల మధ్య విరామంతో శాస్త్రవేత్తల మల్లగుల్లాలు
- ఖరీఫ్ సీజన్‌లో 55 లక్షల ఎకరాల్లో వరి
- ఉత్తర తెలంగాణకు ఊరట

హైదరాబాద్

ఈసారి నైరుతి నిండా ముంచింది. రుతుపవనాలు తీవ్ర నిరాశకు గురిచేశాయి. గత పదేళ్లలోనే అత్యంత తక్కువ వర్షాలు నమోదైన సీజన్‌గా మిగిలింది. ఎల్‌నినో ప్రభావం, హిందూ మహా సముద్రంలో ఉష్ణోగ్రతల వ్యత్యాసంతో రాష్ట్రంలో తక్కువ వర్షాలు నమోదైనట్లు వాతావరణ శాఖ చెబుతోంది. మొత్తం మీద ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటివరకు వర్షపాతం గణాంకాలను పరిశీలిస్తే ఈ ఏడాది అతి తక్కువ వర్షాలు కురిశాయి. అయితే జూలైలో దాదాపు సాధారణ వర్షపాతం (ఎంత కురిసే అవకాశం ఉందో అంత) నమోదు కాగా, ఆగస్టులో ఏకంగా 38 శాతం లోటు ఏర్పడింది. వివరాలు 2లో..



# ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

# ఓట్ల చోరీతో బీజేపీ పట్టుబడింది




- కేంద్ర ఎన్నికల కమిషనర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారు: మంత్రి ఉత్తమ్
- దేశం కోసం కష్టపడుతున్న రాహుల్‌ను ప్రధాని చేసేందుకు ప్రజలు చూస్తున్నారు
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ

హుజూర్‌నగర్

కేంద్రంలో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతూ పట్టుబడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ సంస్థ కాదని.. ఓటు హక్కు ఏ రాజకీయ పార్టీకి చెందిన ఆస్తి కాదన్నారు. ఓటర్ల జాబితా సవరణ, వివరాలు 2లో..

# బోయింగ్ విమానాల్లో సాఫ్ట్ వేర్ లోపాలు..

- బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ లోపం గుర్తింపు
- భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 96 విమానాలపై ప్రభావం
- ల్యాండింగ్ సమయంలో ఆటోమేటెడ్ గైడెన్స్ సిస్టమ్ ఆగిపోయే అవకాశం
- భద్రతకు ముప్పులేదని, శాశ్వత పరిష్కారంపై పనిచేస్తున్నామని తెలిపిన బోయింగ్



# బరాజ్‌ల పునరుద్ధరణ ఖర్చు సర్కారుదే!

-మొదటిపేజీ తరువాయి

గతంలో సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. పునరుద్ధరణ బాధ్యతలు స్వీకరించి వ్యయాన్ని పూర్తిగా భరించాలంటూ ప్రాజెక్టు ఇంజనీర్లు పదుల సంఖ్యలో నిర్మాణ సంస్థలకు ఉత్తరాలు రాయగా, పునరుద్ధరణ చర్యలకు సహకరిస్తామంటూనే వ్యయం విషయంలో తమ బాధ్యత ఉండబోదని స్పష్టం చేశాయి. వచ్చే అక్టోబర్ 21తో మేడిగడ్డ బరాజ్ కుంగిపోయి మూడేళ్లు పూర్తికానుంది. బరాజ్‌ల పునరుద్ధరణలో భాగంగా వాటిలో లోపాలను గుర్తించడానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ సిఫారసు చేసిన వివిధ రకాల పరీక్షలను బరాజ్‌ల నిర్మాణ సంస్థల పర్యవేక్షణలోనే జరిగినా, వాటికైన వ్యయాన్ని ప్రభుత్వమే భరించింది. బరాజ్‌ల పునరుద్ధరణ పనుల వ్యయాన్ని తొలుత తామే భరించి ఆ తర్వాత నిర్మాణ సంస్థల నుంచి రికవరీ చేసేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యయాన్ని భరించేందుకు నిర్మాణ సంస్థలు అంగీకరించకపోవడంతో ప్రభుత్వమే భరించక తప్పనిపరిస్థితి ఏర్పడింది. బరాజ్‌ల పునరుద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్లకు తుది రూపం ఇచ్చి అక్టోబర్ 5లోగా అందజేస్తామని డిజైన్ కన్సల్టెన్సీ ఆర్వీ ఇండియా సంస్థ ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. ఆ తర్వాత డిజైన్లకు కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ నుంచి ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత పునరుద్ధరణ పనులకు అంచనాలు రూపొందించి పరిపాలనపర అనుమతులు జారీ చేయనున్నారు.



### ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మేడిగడ్డ ఏడో బ్లాక్!

మేడిగడ్డ బరాజ్ ఏడో నంబర్ బ్లాక్ కుంగిపోయిన నేపథ్యంలో దాన్ని పూర్తిగా తొలగించి కొత్త బ్లాక్ నిర్మించాలా? లేక ఆ బ్లాక్‌ను నాన్ ఓవర్ ఫ్లో(ఎన్ఓఎఫ్) డ్యామ్‌గా మార్చాలా? అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మార్చాలని నిర్ణయిస్తే ఏడో బ్లాక్ గేట్లను తొలగించి పూర్తిగా కాంక్రీట్ గోడగా పటిష్టం చేస్తారు. దీంతో ఆ మేరకు బరాజ్ నుంచి నీళ్లను కిందికి విడుదల చేసే సామర్థ్యం తగ్గిపోనుంది. ప్రత్యామ్నాయంగా బరాజ్‌లకి ఎగువన రెండు వైపులా వరద మళ్లింపు కాల్వలను నిర్మిస్తారు. ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించి కొత్త బ్లాక్ నిర్మించడానికి ఏళ్లు పట్టే అవకాశం ఉంది. దానిని తొలగించే సమయంలో ఇరువైపులా ఉన్న బ్లాకులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఏడో బ్లాక్‌ను ఎన్ఓఎఫ్ డ్యామ్‌గా మార్చేందుకే ప్రభుత్వం మొగ్గుచూపే అవకాశం ఉంది.

### బరాజ్‌లకు దిగువన డయాఫ్రమ్‌వాల్

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకి రక్షణగా సికెంట్ పైల్స్ టెక్నాలజీతో నిర్మించిన పునాదులు నూటికి నూరు శాతం పనికి రావని పరీక్షల్లో తేలిందని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. సికెంట్ పైల్స్ విఫలం కావడంతోనే గతంలో బరాజ్‌ల పునాదుల కింద బుంగలు ఏర్పడి భారీగా నీళ్లు లీకయ్యాయి. బరాజ్‌లకి ప్రత్యామ్నాయ రక్షణగా దిగువన కొంత దూరంలో డయాఫ్రమ్ వాల్ నిర్మించాలని డిజైన్ కన్సల్టెన్సీ సిఫారసు చేసింది. సికెంట్ పైల్స్ విఫలమైనందున డయాఫ్రమ్‌వాల్ పునాదుల (కటాఫ్‌వాల్స్)ను షీట్‌పైల్స్ టెక్నాలజీతో నిర్మించనున్నారు. మూడు బరాజ్‌ల పునాదుల కింద భారీ సంఖ్యలో బుంగలున్నట్టు గుర్తించగా, వాటిని గ్రౌంటింగ్‌తో పూడ్చివేయాలని నిర్ణయించారు.

### పునరుద్ధరణకు రూ.1,500 కోట్లు?

మేడిగడ్డ బరాజ్ తుది అంచనా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకున్నా ఏడో బాల్క్ పునర్నిర్మాణానికి రూ.500కోట్ల వ్యయం కానుందని అంచనా. మూడు బరాజ్‌లకు దిగువన మూడు డయాఫ్రమ్ వాల్స్ నిర్మించాల్సి ఉండగా, ఒక్కో డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి సుమారు. 300 కోట్లు కానుందని భావిస్తున్నారు. బుంగలను పూడ్చివేయడానికి గ్రౌటింగ్, ఇతర మరమ్మతులు కలిపి బరాజ్‌ల పునరుద్ధరణకు ప్రాథమికంగా రూ.1500 కోట్ల వ్యయం కానుందని అంచనా వేశారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలోని బుంగలను గ్రౌటింగ్‌తో పూడ్చివేసి వాటిలో నీళ్లను నిల్వ చేసే అవకాశాన్ని పరిశీలించాలని పభుత్వం భావిస్తోంది. వచ్చే వానాకాలంలోనూ కరువు పరిస్థితులు కొనసాగితే అన్నారం నుంచి సుందిళ్లకు, సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీళ్లను ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ బరాజ్‌లో తీవ్ర సమస్యలుండటంతో పునరుద్ధరణకు అధిక సమయం పట్టే అవకాశం ఉంది.

# ఆశలు రేకెత్తించిన సెప్టెంబర్ వానలు..

-మొదటిపేజీ తరువాయి



కానీ సెప్టెంబర్‌లో కేవలం 8 శాతమే లోటు వర్షపాతం ఉంది. ఈ విధంగా వర్షపాతం తీరు మారడం, వర్షాల మధ్య విరామం పెరగడంతో ఖరీఫ్ పంటలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే విషయంలో శాస్త్రవేత్తలు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే ఖరీఫ్‌లో పంటల దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఎల్‌నినో ప్రభావం కొనసాగితే రబీలో మరింత అధిక ప్రభావం పడుతుందని అంటున్నారు. సాధారణంగా జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలాన్ని నైరుతి రుతుపవనాల సీజన్‌గా పరిగణిస్తారు. ఈ సీజన్‌లో కురిసే వర్షాలే రాష్ట్రంలో సాగు పరిస్థితులు, తాగునీటి అవసరాలను నిర్ధారిస్తాయి. కానీ ఈ సీజన్‌లో మొత్తంగా అతి తక్కువ వర్షాలే కురిశాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సగటున 74.06 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతంనమోదు కావాలి. కానీ ఇప్పటివరకు కేవలం 61.53 సెంటీమీటర్ల వర్షపాతమే నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 12.53 సెంటీమీటర్ల తక్కువ వర్షపాతం నమోదైంది. సీజన్‌లో కురిసే వర్షపాతంలో 17 శాతం తక్కువ వానలు కురిశాయి. పదేళ్ల క్రితం గణాంకాలను పరిశీలిస్తే.. 2017 నైరుతి సీజన్‌లో 65.13 సెంటీమీటర్ల వర్షపాతంనమోదై 12 శాతం లోటు నమోదు కాగా.. ఈ ఏడాది వర్షపాతం మరో 5 శాతం తగ్గడం గమనార్హం.

### 16 జిల్లాలోనే లోటు: ప్రణాళిక శాఖ

రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం లోటులో ఉన్నప్పటికీ..ఐదు జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షాలు నమోదు అయ్యాయి. వాతావరణ శాఖ ప్రకారం..మంచిర్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో సాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. మిగిలిన అన్ని జిల్లాల్లో లోటు వర్షపాతమే నమోదైంది. అయితే రాష్ట్ర ప్రణాళిక శాఖ 20 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలను సాధారణ కేటగిరీలో చేర్చింది. ఈ లెక్కన రాష్ట్రంలో 16 జిల్లాల్లో మాత్రమే లోటు వర్షపాతం ఉన్నట్టు.. మిగిలిన 17 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్లు ప్రకటించింది. మండలాల వారీగా వర్షపాతం వివరాలు పరిశీలిస్తే ఒక మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కాగా.. 41 మండలాల్లో అధికం, 270 మండలాల్లో సాధారణం, 308 మండలాల్లో లోటు, ఒక మండలంలో తీవ్ర లోటు నమోదైనట్లు వివరించింది.

### వారాల తరబడి డ్రై స్పెల్స్

చాలా జిల్లాల్లో డ్రైస్పెల్స్ (వర్షాల మధ్య అంతరాలు) వరుసగా వారాల తరబడి ఉన్నాయి. సాధారణంగా వర్షాలకు అనుకూలంగా ఉన్న సీజన్‌లో రెండు నుంచి నాలుగు రోజులు మాత్రమే డ్రైస్పెల్స్ నమోదయ్యేవి. ఈసారి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. వారం నుంచి పదిహేను రోజులు చినుకు కూడా కురవని రోజులు ఈ సీజన్‌లో నమోదయ్యాయి. జూన్ 1 నుంచి 10వ తేదీ వరకు మెజార్టీ జిల్లాల్లో వర్షాలే కురవలేదు. జూన్ 11 నుంచి 24వ తేదీ మధ్య కేవలం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో మాత్రమే వర్షాలు కురిశాయి. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలే నమోదయ్యాయి. జూలై 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలో చినుకు పడలేదు. 13 ఆగస్టు నుంచి 18 ఆగస్టు మధ్య కూడా చినుకు జాడ లేదు. అలాగే 26 ఆగస్టు నుంచి 9 సెప్టెంబర్ మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వాన జాడే లేదు. ఇంత భారీ అంతరాలతో వానలు కురవడం వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలిగించింది.

### సెప్టెంబర్ వర్షాలతో పంటలకు ఊరట

సెప్టెంబర్ చివరి వారంలో కురుస్తున్న వర్షాలు పంటలకు కొంత ఊరటనిస్తున్నాయి. అయితే ఆలస్యంగా కురుస్తున్న ఈ వర్షాలు అన్ని ప్రాంతాల్లోనూ ఒకే స్థాయిలో లేవు. ఉత్తర తెలంగాణలో వర్షాలతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి నీటి ప్రవాహాలు పెరుగుతుండగా, దక్షిణ తెలంగాణలో ఖరీఫ్ విషయంలోనే కాకుండా రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై కూడా ఆందోళన కొనసాగుతోంది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గత ఆగస్టు చివరి నాటికి వ్యవసాయశాఖ అధికారులు వరి ఉత్పత్తి కనీసం 20 శాతం మేర తగ్గే అవకాశం ఉందని అంచనా వేయగా.. సెప్టెంబర్‌లో కురిసిన వర్షాలతో ఈ లెక్కల్లో కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### ఉత్తర తెలంగాణలో వరికి ఊపిరి

రాష్ట్రంలో ప్రస్తుతం వరి సాగు చివరి దశలో ఉంది. ఈ సమయంలో వరి పొలాల్లో తగినంత నీరు అవసరం. ఈ పరిస్థితుల్లో ఉత్తర తెలంగాణలో కురుస్తున్న వర్షాలు ఆయా జిల్లాల్లో వరికి ఉపయోగకరంగా మారుతున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల కింద ఉన్న పొలాలకు ఈ వర్షాల వల్ల సకాలంలో నీరు చేరనుంది. సాగునీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా.. నీటి లభ్యతే తుది ఫలితాలను నిర్ణయించనుంది. కానీ వర్షాధార ప్రాంతాల్లో వర్షాల విరామం పెరిగితే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 55 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. పత్తి 48.24 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.93 లక్షల ఎకరాలు..ఇలా ఇతర అన్ని పంటలు కలిపి ముందుగా అనుకున్న అంచనాలను మించి 125 లక్షల ఎకరాలకు పైగా సాగవడం గమనార్హం.

### దక్షిణ తెలంగాణలో ఇబ్బందే..

ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఇప్పుడు కురుస్తున్న వర్షాలు ఉత్తర తెలంగాణలో వరికి కొంత ఊతం ఇచ్చే అవకాశం ఉండగా.. దక్షిణ తెలంగాణలో పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, కందులు వంటి పంటలకు కొంత ఇబ్బంది ఎదురుకానుంది. పత్తి, మొక్కజొన్న పంటలకు నేలలో తేమ కీలక పాత్ర పోషిస్తుంది. వర్షాల మధ్య ఎక్కువ విరామం ఉంటే మొక్క ఎదుగుదల, పూత, కాయ, గింజ అభివృద్ధిపై ప్రభావం పడుతుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఇంకా కోతకు సమయం ఉన్న పంటలకు ప్రయోజనం కలిగించే అవకాశం ఉంది. అయితే అదే సమయంలో పంట కోత దశకు చేరువలో వరుసగా భారీ వర్షాలు పడితే పత్తి కాయలు దెబ్బతినడం, మొక్కజొన్నలో గింజ నాణ్యత తగ్గడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అందుకే పంట ఏ దశలో ఉన్నప్పుడు ఎంత వర్షం పడిందన్నదే కీలకం.

### జిల్లాల వారీగా వర్షపాతం వివారలు..

-- కుమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలో 5 శాతం లోపు లోటు వర్షపాతం ఉంది.

-- జయశంకర్ భూపాలపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, ములుగు జిల్లాలో 15 శాతం లోటు కేటగిరీలో ఉన్నాయి.

-- మహబూబాబాద్, నిర్మల్, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 20 శాతం లోటు నమోదైంది.

-- సూర్యాపేట, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 25 శాతం లోటు వర్షపాతం ఉంది.

-- భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో 30 శాతం లోటు నమోదైంది.

-- ఆదిలాబాద్, వరంగల్, హనుమకొండ, నల్లగొండ, నారాయణపేట జిల్లాల్లో 35 శాతం లోటు ఉంది.

-- జోగుళాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా 39% లోటు వర్షపాతం నమోదైంది.

## ఓట్ల చోరీతో బీజేపీ పట్టుబడింది




-మొదటిపేజీ తరువాయి

డేటా నిర్వహణ, పేర్ల తొలగింపు--చేర్పులకు సంబంధించి తలెత్తిన సందేహాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. అలాగే నేరేడుచర్లలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ దేశంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) పూర్తి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్వయంగా ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇద్దరు కమిషనర్లే సీఈసీ పక్షపాత వైఖరిని తప్పుబట్టారని చెప్పారు. ఇది తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వారు నేడు ఆధారాలతో సహా పట్టుబడ్డారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొన్నేళ్లుగా నిరుపేదల కోసం దేశాన్ని కాపాడేందుకు నిరంతరం కష్టపడుతున్నారని.. కాబట్టి ఆయన్ను దేశ ప్రధానిని చేయాలని ప్రజలు చూస్తున్నారని తెలిపారు.

### 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని.. ఈ స్మార్ట్ రేషన్‌కార్డులు పేదోడి ఆత్మగౌరవం అని మంత్రి ఉత్త మ్ చెప్పారు. గత ప్రభుత్వం రూ. 10,500 కోట్లు ఖర్చు చేసి ఇచ్చిన రేషన్ దొడ్డు బియ్యం ప్రజలు తినేందుకు పనికిరాకుండా ఉండేదని.. కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు, రైస్ మిల్లుల దందాలకుమాత్రమే ఉపయోగపడేదని విమర్శించారు.

## కొత్తగా 41 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం




-మొదటిపేజీ తరువాయి

పరిధిలోని 14 బార్లకు సంబంధించిన దరఖాస్తులను అబ్కారీ భవన్ కమిషనర్ కార్యాలయంలో, ఆయా డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలల్లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎక్సైజ్ శాఖ కల్పించింది. మిగిలిన జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో బార్లకు దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలతోపాటు కమిషనర్ కార్యాలయంలోనూ, డీపీఈఓ కార్యాలయాల్లోనూ సమర్పించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తెలిపారు. సైబరాబాద్ డిప్యూటీ కమిషన్ పరిధిలోని అలియాబాద్‌లో ఒకటి, మూడు చింతలపల్లి ఎల్లంపేట మున్సిపాలిటీలో రెండు చొప్పున 2బీ బార్లకు సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనూ, కుత్బుల్లాపూర్ డీపీఈఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ పరిధిలోని ఫ్యూచర్ సిటీలో చేవెళ్ల మున్సిపాలిటీలో ఒకటి, మొయినాబాద్ మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ పరిగి మున్సిపాలిటీలో, సంగారెడ్డి జిల్లాలోని గడ్డి పోతారం, కోహిర్ మున్సిపాలిటీలో ఒకటి చొప్పున, గుమ్మడాల మున్సిపాలిటీలో రెండు 2బీ బార్లకు దరఖాస్తులను ఆహ్వానించినట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట, కల్లూరు, మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్, మహబూబ్ నగర్, దేవరకద్ర, నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కామారెడ్డి జిల్లాలోని బిడ్డకుంట, వరంగల్ జిల్లాలో నర్సంపేట్, జనగామ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్, మహబూబాబాద్ జిల్లాలో కే సముద్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ములుగు మున్సిపాలిటీలో కొత్త 2బీ బార్లకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. మరిన్ని వివరాల కోసం ?టజఎఛి .?ట్చ ?చఅజ్చఅ?చ.జౌ౧.జీఅ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఎక్సైజ్ అధికారులు చెప్పారు.

## అన్నీ ఇచ్చినా 'ఆబ్సెంట్' జాబితాలోకి అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు

సర్‌లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చినా సమస్యలు తలెత్తుతున్నాయి. చిరునామా దొరకలేదంటూ అనేకమంది పేర్లను ఏఎస్‌డీడీ జాబితాలో చేరుస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటూ బీఎల్?వోలు ఉచిత సలహాలిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బీఎల్?వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చారు. బీఎల్‌వోలు ఆ ఎన్యూమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రచురించాలి.

ఆపై అనామలీస్, 2002-సర్ మ్యాపింగ్‌లో తేడాలుంటే వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే ఆ ఎన్యూమరేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నట్లు లెక్క. అయితే, చిరునామా దొరకలేదన్న కారణంతో ఈ నలుగురి పేర్లను ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) జాబితాలో చేర్చారు. ఈ తరహాలోనే ఈ పోలింగ్ బూత్ పరిధిలో 598 మంది ఓటర్లకు ఇదే పరిస్థితి ఎదురైంది.

### సమస్య ఏమిటని ప్రశ్నిస్తే

ఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. తెలంగాణలో 'సర్' తప్పిదాల పరంపరలో ఇదొకటి. ఎన్యూమరేషన్? పత్రాలను సమర్పించిన ఓటర్లనూ ఏఎస్?డీడీ జాబితాలో ఉంచి ముసాయిదా జాబితాలో ప్రచురించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,64,87,213 ఎన్యూమరేషన్? పత్రాలకు డిజిటలైజేషన్? చేశారు. ఓటర్లు సమర్పించిన పత్రాల్లో అనుమానాలున్న 92.87 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందించారు. అన్?కలెక్టబల్? విభాగం కింద శాశ్వతంగా చిరునామా మారడం, చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, డూప్లికేట్? (ఏఎస్?డీడీ) కింద మరో 73.39 లక్షల మంది ఓటర్లను తొలగించారు.

### బీఎల్‌వోలు అప్‌లోడ్ చేయలేదని విమర్శలు

ఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, బీఎల్?వోలు అనేక ప్రాంతాల్లో ఎన్యూమరేషన్? పత్రాలను అందించలేదని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. వివిధ ప్రాంతాల్లో ఓటర్లు పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు.

## పందిళ్లపల్లి సర్పంచ్ వత్సవాయి పద్మ నివాసానికి విచ్చేసిన గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు పందిళ్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి వత్సవాయి పద్మ నివాసానికి విచ్చేశారు. ఉసర్పంచ్ ఇంటి వద్ద ఉప ముఖ్యమంత్రి గారికి గ్రామ పంచాయతీ మరియు గ్రామస్తుల తరపున సాదర స్వాగతం పలికారు అనంతరం వారితో కలిసి ఆప్యాయంగా సమయం గడిపి టీ తాగారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు నూతన భవన నిర్మాణం మంజూరు చేయాలని అలాగే గ్రామంలో అంతర్గత రోడ్లు విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) వంటి మౌలిక వసతుల కల్పనపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి స్కూల్ భవనంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని పనులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ,జిల్లా పోలీస్ కమిషనర్ (జూ), కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,శ్రీ నూతి సత్యనారాయణ , జూ×(వీ) మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీ వత్సవాయి జానకిరాములు , స్థానిక నాయకులు పంచాయతీ ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్ సెల్స్ నూతన ప్రారంభం,

- స్వయం శక్తితో యువత ఎదగాలి
- సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,



**సెప్టెంబర్ 27 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన కార్ సేల్స్, షో రూమ్ ను చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి రిబెన్ కట్ చేసి నూతన షాపును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వసక్తితో ఎదగడం ముఖ్యమని నలుగురికి ఉపాధి అవకాశం కల్పించి జీవించడంలో ఆనందం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయ అధ్యక్షులు సంద్రుగు సతీష్, ప్రొప్రైటర్ గడ్డమీది దేవేందర్, వార్డ్ సభ్యులు తలారి నాగరాణి లింగం, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది సుజాత,సిద్ధిరాములు మోహన్ , సోమ తదితరులు పాల్గొన్నారు.

## దీ రోడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

**అంకమ్మ దేవాలయాల నిర్మాణాలకు 65 లక్షల రూపాయలు మంజూరు**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని :**నాగులవంచ గ్రామంలో నాగులవంచ ఆర్ అండ్ బి రోడ్ రైల్వే కాలనీ అండర్ పాస్ వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదివారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. అంతేగాక నాగులవంచ లో అంకమ్మ దేవాలయాల నిర్మాణాలకు 65 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఐఎ జఎ మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ , జూ సునీల్ దత్, రాష్ట్ర గిడంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, రైల్వే కాలనీ గ్రామ సర్పంచ్ లేతాకుల నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ మీజ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, నాగులవంచ సొసైటీ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## బైకు ఢీకొని నలుగురు పిల్లలకు తీవ్ర గాయాలు

**సెప్టెంబర్ 27 సికె న్యూస్ మహబూబాబాద్ (పతినిధి : దుర్గం మురళి**
మహబూబాబాద్ జిల్లా గంగారంలో ఈరోజు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రక్కన ఉన్న నలుగురు పిల్లలకు ఇల్లందు నుండి బైక్ మీద కొత్తగూడ మండలం పొగళ్లపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి రోడ్డు ప్రక్కన నిల్చుని ఉన్న పిల్లలను ఢీకొట్టడంతో స్పృహ కోల్పోయాడు..
గాయపడిన పిల్లలను వెంటనే కుటుంబ సభ్యులు స్థానికులు నర్సంపేట హాస్పిటల్కు తరలించడం జరిగింది.బైకు మీద ఉన్న ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో గంగారం మండల కేంద్రంలోని హాస్పిటల్లో ప్రథమ చికిత్స పొందుతున్నారని సమాచారం.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

### తెలంగాణ ఉద్యమానికి బాపూజీ సేవలు చిరస్మరణీయం --- మేరుగు భోజన్న

**సికె.న్యూస్.బోథ్** బోథ్: బోథ్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉపసర్పంచ్ పూర్ణ విజయరెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మండల అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుత్ రెడ్డి, వార్డు మెంబర్ మెడిచేల్మా ప్రవీణ్తో పాటు బోథ్ పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బోథ్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు మేరుగు భోజన్న మాట్లాడుతూ, తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలు, సామాజిక సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.



మేరుగు భోజన్న బోథ్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాదు:**స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ అగ్రగామి నేత స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్కు ఆనుకుని ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి, చిత్రపటానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ ప్రజాప్రతినిధులు, బిసి, పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవం, బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. పదవులు, అధికారాల కంటే ప్రజల హక్కులకే పెద్దపీట వేస్తూ ఆయన సాగించిన నిస్వార్థ ప్రజాసేవ, విలువలతో కూడిన రాజకీయ జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎంపీ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రక పాత్ర, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ఆయన పడిన తపన మరువలేనివని అన్నారు. యువత, కుల సంఘాలు అందరూ కలిసి పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాల్లో పాల్గొనాలని, మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికీ చేరువ చేసేందుకు మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐక్యమత్యంతో ఏదైనా సాధ్యమని, వచ్చే సంవత్సరం బాపూజీ జయంతి పెద్ద ఎత్తున నిర్వహించుకునే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమీకృత కలెక్టరేట్ భవనం, విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి సోనియా, బిసి, పద్మశాలి, వివిధ సంఘాల ప్రతినిధులు దత్తు, సత్యనారాయణ, రమేష్, రవీందర్, ఉషాన్న, ఆడెల్లు, ఆశమ్మ, పలువురు అధికారులు, సిబ్బంది, పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి - పందిళ్లపల్లిౌ= బీటీ రోడ్డు నిర్మాణ పనులకు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం/చింతకాని: జగన్నాథపురం నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి – పందిళ్లపల్లి పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ , జూ సునీల్ దత్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ మీజ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన



గోపి, నాగులవంచ సొసైటీ మాజీ అధ్యక్షులు బొర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండవ గ్రామాభివృద్ధికి సహకరించండి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : చిన్నమండవ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరీ చేయాలని గ్రామ సర్పంచ్ పర్చా రామచంద్రరావు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివారం చింతకాని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన భట్టి విక్రమార్కను నాగులవంచలో కలిసి గ్రామ సమస్యలను వివరించారు. పెద్ద చెరువు అలుగువాగు వరకు బీటీ రోడ్డు, పల్లె దవాఖానా కు ప్రహరీ గోడ, ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజి పనులకు నిధులు మంజూరీ చేయాలని కోరగా త్వరలోనే మంజూరీ చేస్తానని భట్టీ హామీ ఇచ్చారు. చిన్న మండవ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భట్టీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఏనుగు గాంధీ, బెజవాడ రవి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి: ఆడే గజేందర్

**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపు**



**సికె.న్యూస్.బోథ్:**కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ాౌ×= ప్రక్రియలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలకు నిరసనగా, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రేపు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారుఈ సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు =ౖూ=ా జిల్లా అధ్యక్షులు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఔఖకు కాంగ్రెస్ మద్దతులి

- అక్టోబర్ 9న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి
- బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి - అలపాటి అచ్యుతానంద రెడ్డి



**సికె.న్యూస్.బోథ్**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎౌూ=ుజ) గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (ఎఔఖ) కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ౄజజ) సంపూర్ణ మద్దతు ప్రకటించిందని బోథ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుతానంద రెడ్డి తెలిపారు. అక్టోబర్ 9న జరగనున్న ఈ ఎన్నికల్లో ఎఔఖకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ౄజజ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారని అలపాటి అచ్యుతానంద రెడ్డి పేర్కొన్నారు.ఎఔఖ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘంగా పనిచేస్తోందని, ఆర్టీసీ కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలపై సంఘంతో సమన్వయంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు సూచించినట్లు ఆయన తెలిపారు.బోథ్ నియోజకవర్గ పరిధిలోని ఆర్టీసీ డిపోలలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎఔఖ నాయకులతో సమన్వయం చేసుకుని ఎన్నికల కార్యక్రమాల్లో సహకరించాలని అలపాటి అచ్యుతానంద రెడ్డి పిలుపునిచ్చారు.ఎన్నికలకు సంబంధించి ౄజజ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమన్వయ బాధ్యతలను ౄజజ ఉపాధ్యక్షులు, మాజీ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్కు అప్పగించినట్లు తెలిపారు.ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని అలపాటి అచ్యుతానంద రెడ్డి స్పష్టం చేశారు.

# చింతకాని మండలంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు
- రోడ్లు, శ్రీశక్తి భవనం, చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సందడిగా కార్యక్రమాలు
- బూత్ లెవల్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, సెప్టెంబర్ 27:**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదివారం చింతకాని మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పందిళ్లపల్లి నుంచి అనంతసాగర్ మీదుగా చింతకాని జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, జగన్నాథపురం--మత్కేపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ రోడ్డు నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అలాగే నాగులవంచ నుంచి రామపురం వరకు రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.చింతకాని మండల కేంద్రంలో నిర్మించిన శ్రీశక్తి భవనాన్ని ఆయన ప్రారంభించారు.నరసింహాపురం ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చింతకాని చెరువును సందర్శించి పర్యాటక సౌకర్యాల ఏర్పాటుకు సంబంధించిన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చింతకాని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ , మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం నాగులవంచలోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్‌లో బూత్ లెవల్ ఏజెంట్ల ( బి ఎల్ ఏ ల)తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, బూత్ స్థాయి నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

## నాగులవంచలో బి ఎల్ ఏ ల ఆత్మీయ సమావేశం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ ఫంక్షన్ హాలులో నిర్వహించిన దీూాల ఆత్మీయ సమావేశం సందర్భంగా ప్రతి టేబుల్ వద్దకు స్వయంగా వెళ్లి దీూాలను, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, వారితో ఫోటోలు దిగిన లిగౌరవ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క .ఈ సందర్భంగా చిన్నమండవ గ్రామ శాఖ అధ్యక్షుడు మరియు దీూా శ్రీ పర్చగాని వెంకటరాములు గారు, అదేవిధంగా శ్రీ కాశీమాల అశోక్ వద్దకు కూడా స్వయంగా వచ్చి పలకరించారు.చిన్నమండవ మండలంలో పార్టీ కార్యక్రమాలు, పార్టీ విధి విధానాలు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.
మాటలతో కాకుండా నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది అనే సందేశాన్ని జరిగిన సమావేశం మరోసారి చాటిచెప్పింది.
కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు -- గౌరవం

## ఇచ్చోడ మండల పీపీసీ డ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



**సికె. న్యూస్ ఇచ్చోడ.**ఇచ్చోడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లికళ్లెం నారాయణ రెడ్డి అధ్యక్షతన మండల పీపీసీ కమిటీ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీపీసీ కమిటీ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు.మండల పీపీసీ కమిటీ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీకి నూతనంగా ఎన్నికైన సభ్యులకు నాయకులు నియామక పత్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ...**

ఇచ్చోడ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో పీపీసీ కమిటీ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నూతనంగా నియమితులైన సభ్యులు పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ, గ్రామస్థాయిలో కార్యకర్తలను కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ దీపక్ రావు సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు లిఆసిఫ్ ఖాన్ జిల్లా అధికార ప్రతినిధి లికొమురం కోటేశ్వర్ బోథ్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిఎండీ ముస్తఫా గారు,గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లితొడసం దౌలత్ రావు ,ఆదిలాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ లిచారి , ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లిజైపాల్ , ఇచ్చోడ మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లిచోలే ప్రభాకర్ , ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీమతి లికొత్తూరి లక్ష్మి లి,శ్రీచెల్మా సర్పంచ్ లికాల రవి,కొకస్ మన్నూర్ సర్పంచ్ లియూసఫ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీపీసీ కమిటీ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోతో ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణ.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 27.** యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణంలోని వరల్డ్ తైక్వాండో అకాడమీలో రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, గ్రాండ్ మాస్టర్ గుర్రం కృష్ణ బెల్టులు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తైక్వాండో క్రీడ ద్వారా ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ అలవడుతాయని తెలిపారు. అలాగే విద్య, ఉద్యోగ రంగాల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలను పొందేందుకు తైక్వాండో క్రీడ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ మల్లేశం, శివ ప్రసాద్, రాధా, అక్షర, భరత్ కుమార్‌తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, చేగువేరా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి




డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని, సెప్టెంబర్ 27 : భగత్‌సింగ్, చేగువేరా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపునిచ్చారు. చింతకాని మండల డివైఎఫ్ఐ 21వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని ఆయన విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు సమాజంలోని ఇతర యువతను కూడా మంచి మార్గంలో నడిపించే అవకాశం ఉంటుందని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగార్థుల వయోపరిమితి పెరుగుతున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వ రంగంలోని అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ కేవలం పోలీస్ శాఖకే పరిమితం కాకుండా అన్ని ప్రభుత్వ విభాగాల్లో చేపట్టాలని కోరారు.మహాసభలో అర్హులైన ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించి ఎన్నికలను అస్తవ్యస్తంగా నిర్వహించారని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది.
మండల కార్యదర్శిగా గడ్డం విజయ్ నివేదిక డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం విజయ్ గత మూడు సంవత్సరాల్లో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. డ్రగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో 13 రోజుల పాటు సుమారు 680 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించినట్లు తెలిపారు.యువతలో చైతన్యం కల్పించే లక్ష్యంతో సైకిల్ యాత్ర చేపట్టామని చెప్పారు. తన హయాంలో కోడుమూరు గ్రామంలో రాష్ట్ర స్థాయి అధ్యయన తరగతులు నిర్వహించామని, వాటికి రాష్ట్ర స్థాయిలో మంచి స్పందన లభించిందని తెలిపారు.
అలాగే ఖమ్మం--పొద్దుటూరు బస్సు సర్వీసును పొడిగించాలని ఖమ్మం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించగా, అనంతరం బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు విజయ్ తెలిపారు.
యువత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలి
డివైఎఫ్ఐ మాజీ నాయకులు రౌత్ అప్పారావు మాట్లాడుతూ యువత తలచుకుంటే ఎలాంటి సమస్యనైనా ఉద్యమాల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. నీట్ పేపర్ లీకేజీ అనంతరం పరీక్ష రద్దైన సందర్భంలో యువత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. చింతకాని మండలంలో యువత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని డివైఎఫ్ఐని మరింత బలోపేతం చేయాలని కోరారు.
డివైఎఫ్ఐ మాజీ కార్యదర్శి, సీపీఎం మండల కార్యదర్శి దేశబోయిన ఉపేందర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ శాఖలను బలోపేతం చేసి, డివైఎఫ్ఐను గతంలో ఎన్నడూ లేనివిధంగా బలోపేతం చేస్తామని తెలిపారు.
నూతన మండల కమిటీ
చింతకాని మండల డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులుగా జల్లి గోపాలరావు, నకనబోయిన అజయ్ గోపి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భయ్యా బాలాజీ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వేల్పుల నరేష్, వేల్పుల బాబి, జాజాల నాగరాజు, మరికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్లపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పందిళ్లపల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ , జూ సునీల్ దత్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## నేరడిగొండ బిజెపి.మండల అధ్యక్షుడు రాజశేఖర్‌ను పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం గారు



**సికె.న్యూస్. నేరడిగొండ** ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న భారతీయ జనతా పార్టీ నేరడిగొండ మండల అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్‌ను భాజపా జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం గారు ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా పరామర్శించారు. రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితిని, శస్త్రచికిత్స అనంతరం అందుతున్న వైద్య సేవలను ఆయన కుటుంబ సభ్యులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా సేవలో, పార్టీ కార్యక్రమాల్లో మునుపటిలా చురుగ్గా పాల్గొనాలని బ్రహ్మానందం ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బజార్‌హత్నూర్ మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు రమేష్, గూడిహత్నూర్ మాజీ ఎంపీపీ భరత్, నాయకులు కేంద్రె కుమార్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతకానిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఉదయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంజరిగింది.
చింతకాని లో ఉన్న నల్ల చెరువు కట్ట అభివృద్ధి పనులకు దాదాపు 7 కోట్ల పైగా నిధులతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకోబోతున్నది. ఇందుకుగాను ఈరోజు శిలాఫలకాన్ని శ్రీ మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం చింతకాని గ్రామంలో ఉన్నటువంటి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించి, దర్శనంలో పాల్గొనడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, ఈవో రామకోటేశ్వరరావు,గుడి చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి , మండల అధ్యక్షులు కన్నెబోయిన గోపి,మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, కూరపాటి కిషోర్ మరియు మండల,గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రజల ఫిర్యాదుకు వెంటనే స్పందన.

బోర్ పంపును శుభ్రం చేయించిన సర్పంచ్ వీరబాబు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని 7వ వార్డులో అకాల వర్షాల కారణంగా బోర్ పంపులోకి మురుగునీరు చేరడంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో ఆందోళన చెందిన స్థానికులు సమస్యను గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన సర్పంచ్ వీరబాబు బోర్ పంపును శుభ్రం చేయించడంతో పాటు వాటర్ ప్రెస్సింగ్ చేయించారు. బోర్ నీరు పరిశుభ్రంగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు. సమస్యను తక్షణమే పరిష్కరించడంతో 7వ వార్డు ప్రజలు సర్పంచ్ వీరబాబుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు 7వ వార్డు సభ్యుడు దారెల్లి సురేష్, చాపలమడుగు వెంకటేశ్వర్లు, చేపలమడుగు నాగేశ్వరరావు, అంకెర్ల మోహన్‌రావు, బండి నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి చందా బహుకరణ చేసిన వాకిటి అనంతరెడ్డి




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 27.** యాదాద్రి భువనగిరి జిల్లా.వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి ఆదివారం రూ.5,000 చందాను అందజేశారు. అదేవిధంగా ఆవుల స్వామి రూ.2,000 చందాను అందజేశారు. ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి, బుర్ర శ్రీకర్, బత్తిని కర్ణ గౌడ్, గుడిగ మోహన్, వల్లపు ప్రవీణ్, పాక మహేష్, మర్రి నరేష్, వల్లపు శివ, నూకల ఉదేశ్, జినుకల మహేష్, ముత్యాల గణేష్, మహేష్, సతీష్, శివ, మణిదీప్, మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీరం లక్ష్మారెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి, సింగోటం లక్ష్మారెడ్డిగా సుపరిచితులైన బీరం లక్ష్మారెడ్డి ఇటీవల కాలం లో మరణించిన నేపథ్యంలో ఆయన దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అనంతరం బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించి, తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, సి. లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కొల్లాపూర్ నియోజక వర్గంలోని వివిధ మండలాల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి సర్పంచ్ వత్సవాయి పద్మ ఇంట్లో తేనేటి విశీదులో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముల్లుబట్టి విక్రమార్కు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పందిళ్లపల్లి గ్రామ సర్పంచ్, చింతకాని మాజీ జడ్పీటీసి సభ్యులు శ్రీమతి వత్సవాయి పద్మ, జానకిరాములు ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న గౌవరవనీయులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్ గ ఖమ్మం జిల్లా స్తంభాద్రి డెవలప్మెంట్ అథారిటీ (రాఖణూ) చైర్మన్ శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ . కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

## పితృవియోగంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి

**వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తల హాజరు**



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామానికి చెందిన వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 60 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా బయలుదేరి, పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన అనుబంధం" బీరం లక్ష్మారెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. కొప్పునూరు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కార్యకర్తలు బీరం లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.కొప్పునూరు నుంచి 60 మంది కార్యకర్తలు వాహనలలో తరలివెళ్లడం స్థానికంగా ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- చేగూర్ లో హనుమాన్ యూత్ వినాయక నిమర్జనం..
- రూ.2.30 లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న మంచన పల్లి నందు గౌడ్
- చిన్న లడ్డు లక్ష రూపాయలకు సొంతం చేసుకున్న మంచనపల్లి శివంష్ గౌడ్
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మాజీ ఎంపీపీలు దంపతులు మంచనపల్లి శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్



**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 27 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని చేగుర్ గ్రామంలో గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలం చేగురు గ్రామంలో హనుమాన్ సాయి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం దగ్గర వినాయక నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ముగించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న లడ్డూ వేలం వేయగా రెండు లక్షల 30 వేలకు మంచన్పల్లి నందు గౌడ్ సొంతం చేసుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డు లక్ష రూపాయలకు సొంతం చేసుకున్న మంచనపల్లి శివంష్ గౌడ్.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు దంపతులు శివశంకర్ గౌడ్ ప్రియాంక గౌడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో ఆర్భాటంగా అట్టహాసంగా నిమర్జనం కార్యక్రమాన్ని పూర్తి చేశారు

## కనిపించకుండా పోయిన మహిళ మేక గూడా లో శవమై లభ్యం



- మంగమ్మ మృతి మిస్టరీ
- ఈనెల 22 నుంచి ఆచూకీ లేకుండా పోయిన మంగమ్మ..
- నందిగామ మండలంలో మృతదేహం లభ్యం
- సంఘటన స్థలానికి చేరుకున్న నందిగామ పోలీసులు

**షాద్నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 27:**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి మంగమ్మ ఈనెల 22వ తేదీ నుంచి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు షాద్నగర్ పోలీసులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆదివారం నందిగామ మండలం మేకగూడ చౌరస్తా సమీపంలోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో మంగమ్మ మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. కనిపించకుండా పోయిన మహిళ మృతదేహం ఇలా లభించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మంగమ్మ షాద్నగర్ పట్టణంలోని లెన్స్కార్ట్లో సిబ్బందిగా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 22న ఆమె ఎక్కడికి వెళ్లింది? ఆ తర్వాత ఏం జరిగింది? అనే విషయాలు ప్రస్తుతం మిస్టరీగా మారాయి. మంగమ్మ మృతి అనుమానాస్పదంగా ఉండటంతో ఆమె మరణానికి కారణాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది హత్యా? లేక ఇతర కారణాలతో మృతి చెందిందా? అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. నిర్మానుష్య ప్రాంతంలో మృతదేహం లభించడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

మంగమ్మ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఆమె మృతికి గల కారణాలను, చివరిసారిగా ఎక్కడ కనిపించింది, ఆమెతో ఎవరెవరు ఉన్నారు తదితర అంశాలను పోలీసులు పరిశీలించాల్సి ఉంది. మంగమ్మ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సంఘటన స్థలానికి నందిగామ సిఐ తదితర పోలీసు సిబ్బంది చేరుకున్నారు. మంగమ్మ మృతి మిస్టరీని ఛేదించేందుకు ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. మంగమ్మ ను ఎవరైనా నమ్మించి వెంట తీసుకువెళ్లార లేక ఏదైనా కక్షల కారణంగా హతమార్చారా తెలియాల్సి ఉంది. మంగమ్మ ఒంటిపై నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు..

## నిధానపురం జడ్.పి.హెచ్.ఎస్ --1983 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా "ఆత్మీయ సమ్మేళనం--2"

**మధిర సెప్టెంబర్ 27(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం నిధానపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1983లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల "ఆత్మీయ సమ్మేళనం--2" కార్యక్రమం ఆదివారం ఆత్మీయంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది. "ప్రకృతిలో ఒక రోజు -- పాత జ్ఞాపకాలతో, కొత్త ఆనందాలతో" అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాటి సహాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

ఉదయం మిట్టగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం, అనంతరం శివుని దర్శనం చేసుకుని కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం సహాధ్యాయులంతా కలిసి ఆత్మీయ భోజనం చేసి, ఒకరినొకరు పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.మధ్యాహ్నం ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించగా, చిన్ననాటి స్నేహితులంతా ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. అనంతరం తాము చదువుకున్న నిధానపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, తమ విద్యార్థి జీవితంలోని మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో కొంత సమయం గడిపి, నాటి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు.సాయంత్రం ట్యాంక్ బండ్ను సందర్శించి, ప్రకృతి అందాల మధ్య స్నేహితులతో కలిసి ఆనందంగా



గడిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జీవితంలో ఎన్ని సంవత్సరాలు గడిచినా పాఠశాల రోజులు, చిన్ననాటి స్నేహాలు ఎప్పటికీ మరిచిపోలేనివని, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు పాత స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.

చదివిన పాఠశాల ఒక్కటే...పంచుకున్న జ్ఞాపకాలు జీవితాంతం!

అనే సందేశంతో సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో మధురమైన జ్ఞాపకంగా నిలిచింది.

-- నిధానపురం జడ్పీహెచ్ఎస్ --1983
10వ తరగతి బ్యాచ్ మిత్రబృందం

## పైపులైను మరమ్మతులతో నష్టపోయిన రైతులకు 50,000 నష్టపరిహారం...



**మధిర సెప్టెంబర్ 27(సికె న్యూస్)ప్రతినిధి.**మునగాల కృష్ణాపురం గ్రామంలో జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా వంగవీడు గ్రామం నుంచి ఎర్రుపాలెం గ్రామం వరకు నిర్మిస్తున్న పైపులైన్ మరమ్మత్తురులో భాగంగా గ్రామంలో నష్టపోయిన పత్తి రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు ఇస్తున్నట్లు పైప్ లైన్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలోని నష్టపోయిన పంటలను పరిశీలించారు. మాజీ గ్రామ సర్పంచ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు, కర్నాటి రామ్మోహన్రావు, జీజు మహేష్, జుజీజు శివ సాగర్, పివిఆర్ ఏజీఎం విజయ భాస్కర్,పివిఆర్ కంపెనీ నిర్వాహకులు భాషా, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

అదేవిధంగా గ్రామంలో నష్టపోయిన మిగిలిన రైతులకు కూడా అందజేసేలా యాజమాన్యం ఇవ్వాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కోరారు

## కోటి ఆదినారాయణ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**మధిర సెప్టెంబర్ 27(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పట్టణ వాస్తవ్యులు బీఆర్ఎస్ యువజన నాయకుడు తాళ్లూరి హరీష్ బాబు తాత కోటి ఆదినారాయణ మృతి చెందిన విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఫోన్లో హరీష్ బాబుతో పాటు ఆదినారాయణ కుమారులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ఆదినారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## పొద్దుటూరు గ్రామం లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని .

**వినతిపత్రం అందజేసిన సర్పంచ్ మొగలి కృష్ణయ్య.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క ని చింతకాని గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిసి ప్రొద్దుటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య దీనికి వెంటనే శ్రీ మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య శ్రీ చల్లా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ మహాత్మాగాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో ఆందోళన



**మధిర సెప్టెంబర్ 27(సికె న్యూస్)ప్రతినిధి.**మధిరలోభారత ప్రజాస్వామ్యానికి శాపంగా మారిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని మహాత్మా గాంధీ శాంతి సేన నాయకులు కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు ఈరోజు జరిగిన కార్యక్రమం డిమాండ్ ఈ మధిర పట్టణంలో వైఎస్ఆర్ సర్కిల్లో జరిగిన రాష్ట్ర రోకో లో వ్యక్తులు ప్రసంగించారు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళన చేస్తామని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని జైలుకు సహితం వెళ్తామని నాయకులు అన్నారు భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని వీటిని కాపాడుకునేందుకు పౌర సమాజం కదలాలనే వారు కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహాత్మాగాంధీ శాంతి సేన కన్వీనర్ మొగిలి శ్రీను విజయకుమార్ బొడ్డు సురేష్ ప్రతి వాసు అనిల్ వేణు పుష్ప ఉపేంద్ర మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## చింతకాని గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చింతకాని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ క్రమంలో శ్రీ చెన్నకేశవ స్వామి సన్నిధిలో కాసేపు ఆలయ సిబ్బంది మరియు ప్రభుత్వ అధికారులతో దేవాలయ పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. పునర్నిర్మాణమునకు మేము మీకు అండగా ఉంటామని చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు కి మాట ఇవ్వడం జరిగింది అనంతరం ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి కాసేపు ముచ్చటించి పలువురి అభ్యర్థన పత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కన్య బోయిన గోపి నామవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అమ్మ టి వెంకటేశ్వరరావు ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు చింతకాని మాజీ సర్పంచ్ మడుపల్లి భాస్కర్ గౌడ్ కూరపాటి కిషోర్ బందల నాగార్జున తూము కోటేశ్వరరావు షర్టు వెంకటేశ్వర్లు ఎస్.కె పాషా మరియు చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ బండి సైదేశ్వరరావు బండి శ్రీనివాసరావు చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కె అబ్దుల్ మజీద్ ఆలయ కమిటీ ధర్మకర్తలు కొన్ని రామారావు పెద్దగమల వెంకటనారాయణ బండి తిరుపయ్య తోమ బిక్షం పగిడిపల్లి నవత. ఆడుప కోటేశ్వరరావు. పో. ట్ల,నరసింహారావు. సూత్రపు రాంబాబు తూము ప్రభాకర్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది?

## కొత్తగూడలో ఘనంగా ‘అమ్మకు అక్షరమాల’.. పాల్గొన్న సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



సెప్టెంబర్27 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి: దుర్గం మురళి
గ్రామాల్లోని మహిళలు, వయోధికులు అక్షరాస్యులుగా మారినప్పుడే సమగ్ర సమాజ వికాసం సాధ్యమవుతుందని కొత్తగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ స్పష్టం చేశారు.(కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన నవభారత్ సాక్షరతా కార్యక్రమం (ఉల్లాస్ – ఖుషీఖుషీ) లో భాగంగా కొత్తగూడ పంచాయతీ పరిధిలోని మైలారం గ్రామంలో “అమ్మకు అక్షరమాల” ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, పెద్దలకు అక్షరాభ్యాసం చేయించి, చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ.. అక్షర జ్ఞానం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, వయస్సుతో నిమిత్తం లేకుండా చదువుకోవాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని స్వయం సహాయక సంఘాల (పొదుపు సంఘాల) మహిళలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఆర్థిక లావాదేవీలు క్రమబద్ధీకరించుకోవడానికి వివో బిల్డింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివో భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని, మహిళా సమాఖ్యల బలోపేతానికి పంచాయతీ నిధులు మరియు సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె హామీ ఇచ్చారు.
?మహిళా సాధికారతే లక్ష్యం
ఇంటికి దీపం ఇల్లాలు అయితే, ఆ ఇల్లాలు చదువుకుంటే ఆ కుటుంబమంతా వెలుగుతుందన్నారు. మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా, పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి, వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని, వారి సాధికారత కోసమే పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు.
ప్రతి ఇంట్లో నిర్మించుకున్న మరుగుదొడ్లను క్రమం తప్పకుండా వినియోగించాలని సర్పంచ్ భాగ్యమ్మ గ్రామస్తులను కోరారు. బహిరంగ మల విసర్జన వల్ల వచ్చే రోగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు.
?ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, ఉపాధ్యాయులు, నవభారత్ సాక్షరతా కార్యక్రమ సమన్వయకర్తలు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివో ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రవి నూతన ట్రాక్టర్ ను ప్రారంభించి,పూజా కార్యక్రమంలో పాల్గొని, యజమానికి శాలువా కప్పి,శుభాకాంక్షలు తెలిపారు.....ఈ కార్యక్రమంలో అల్లపాడు ప్రతాప్,వెంకటేష్ నాయుడు,సి. కె.రంగన్న,బీచుపల్లి,నాగరాజు, మెకానిక్ మధు,లక్ష్మయ్య,రాధాకృష్ణ,శ్రీను,కృష్ణయ్య,చెన్నప్ప,అంజి, మహానంది,ఆంజనేయులు, రవి, పరశురాముడు, రంగస్వామి, తిమ్మప్ప, వీరేష్, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# “మంత్రి పదవిని వదిలి.... తెలంగాణ ఉద్యమాన్ని ఎంచుకున్న త్యాగశీ”

ఘనంగా జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన పద్మశాలి ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు అక్కల కుమార్, కమిటీ సభ్యులు, పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని ఈదమ్మ గుడి సమీపంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యజించి, జీవితాంతం ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆయన హైదరాబాద్ సంస్థానంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్గా, మంత్రిగా పనిచేశారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. చేనేత కార్మికులు, వెనుకబడిన వర్గాల సమస్యలపై నిరంతరం గళమెత్తారు. పదవి, అధికారం కంటే తెలంగాణ ప్రజల భవిష్యత్తే ముఖ్యమని భావించి తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప త్యాగశీలి అని పేర్కొన్నారు.తెలంగాణ కోసం పదవిని వదిలిన నాయకుడిగా, చేనేత వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన నేతగా, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, యువజన సంఘం సభ్యులు, కమిటీ ప్రతినిధులు, పద్మశాలి కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఈదమ్మ దేవాలయం సమీపంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ....
తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969, 2009–12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు.
స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్రవేసిన మహనీయుడు, స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు
తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలపారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే కొనియాడారు .
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుమ్మల నరసింహులు యాదవ్, నాయకులు కురుమన్న రామాంజనేయులు, కొత్త గణేష్, షాషా, కుమార్, పద్మశాలి సంఘం నాయకులు అక్కల శ్రీనివాసులు, శాంతన్న మంత్రి సురేష్, త్యాగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డిని సన్మానం చేసిన గూడూరు గ్రామస్తులు

- నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రెడ్డి
- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
- కొత్తూరులో శేఖర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన దయానంద్ గుప్తా



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 27: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం ప్రజలకు నిరంతరం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రెడ్డి అని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. ఆదివారం,కొత్తూరు,మున్సిపాలిటీలోని,కాంగ్రెస్,పార్టీ,కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా భారీ గజమాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా,ఆయన,మాట్లాడుతూ..ప్రజాసేవలో మరింత ఉన్నత,శిఖరాలను,అధిరోహించాలని,,ఆయురారోగ్యాలతో,ఆ నందం, ఐశ్వర్యం,విజయాలతో నిండు నూరేళ్ల మీజీవితం,సుఖసంతోషాలతో,కళకళలాడాలని,మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూర్ మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, గూడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్వకోల్ సిద్దు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, కొత్తూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొమరబండ మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గుండు కుమార్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల్ అధ్యక్షుడు పెండ్లి మడుగు అరవింద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరి యాదయ్య ,డీలర్ రాజు,మైలారం విశాల్,మైలారం,సంపత్ కవ్వ గూడెం ,రాములు, గుండు సతీష్,మోడీ జంగయ్య,మోడీ శేఖర్,వార్డు సభ్యులు,గట్టులక్ష్మీచంద్రయ్య,మైలారం కుమార్, గూడూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు



**17 గ్రామ పంచాయతీల్లో 103 విగ్రహాలకు నిమజ్జనం.. 20 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి చిన్నంబావి మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన సుమారు 103 వినాయక విగ్రహాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జనం చేశారు.నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, సుమారు 20 మంది పోలీసు సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించారు. నిమజ్జన ఘాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు.ప్రజల సహకారంతోనే ప్రశాంతంగా..నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండలంలోని గ్రామాల ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు అందించిన సహకారం అభినందనీయమని ఎస్సై పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాలకు సహకరించిన చిన్నంబావి మండల ప్రజలకు,మరియు పోలీసు సిబ్బందికి ఎస్సై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీరం లక్ష్మారెడ్డి గారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

- గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు కొల్లాపూర్ నియోజకవర్గ సింగోటం గ్రామంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి, స్వర్గీయ బీరం లక్ష్మారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తో కలిసి బాసు హనుమంతు నాయుడు హాజరై,స్వర్గీయ శ్రీ బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి,మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ని పరామర్శించారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ కు చెందిన యడమంచి భాస్కర్(45) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు.
భాస్కర్ తన ద్విచక్ర వాహనంపై ఈనెల 18వ తేదీ పనిమీద మక్కపేట వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో.. నాగులవంచ పెట్రోల్ బంక్ సమీపంలో మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి పడిపోయాడు. ఈ సంఘటనలో అతను తలకు తీవ్ర గాయం అయింది. ఆనాటి నుంచి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి బంధువు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. ఎస్ఐ చింతకాని.

## చింతకానిలో పి ర్ టి యు సర్వసభ్య సమావేశం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.25 –9 –2026న జరిగిన జూతీబ చింతకాని మండల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోబడింది. నూతన కమిటీలో మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్. విజయభాస్కర్, బి.ప్రభాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.కార్యవర్గ సభ్యులుగా ఐ.ప్రేమ్ కుమార్ నోబెల్,జె.సురేష్ కుమార్, డి శివకుమార్,ఆర్. ఇందిరా, జి.నాగలక్ష్మి, జె.కవిత ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ ,ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు , మాజీ అధ్యక్షులు మోత్కూరు మధుగారు, వై వి , ఆర్.బ్రహ్మారెడ్డి, విజయ్ అమృత్ కుమార్,సోమ్లా తదితరులు హాజరైనారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# అక్టోబర్ 10 న జరుగుతున్న ఠానూ నాయక్ నంగారా ఉత్సవాలను జయప్రదం చేయండి.



**గిరిజన సంఘాల నాయకులు పిలుపు**

**ఠానూ నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్.**

సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4 వ మహాసభలు అక్టోబర్ 10,11 తేదీల్లో హైదరాబాద్ లో జరుగుతున్న సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠానూ నాయక్ పేరుతో నంగారా ఉత్సవాలను ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్, సహారా రోడ్, ఎల్బీనగర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంగా గిరిజనులు కళాకారులు, గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎం ధర్మ నాయక్ అధ్యక్షతన జరిగిన గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో గిరిజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఠానూ నాయక్ నంగారా ఉత్సవాల ఉద్దేశాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ ప్రతిపాదించిన తీర్మానంపై గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి రోజురోజుకు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఇలాంటి గిరిజన ఉత్సవాలు గిరిజనుల ఉనికిని కాపాడేందుకు దోహదపడతాయని అన్నారు. బంజారా గిరిజనులు మాట్లాడే గోర్ బోలి భాషకు లిపిని గుర్తించి రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులపాటు చర్చించి పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నట్లు తెలిపారు. ఠానూ నాయక్ లాంటి గొప్ప పోరాట యోధుడి పేరుపై నంగారా ఉత్సవాలు జరపడం వారి పోరాట స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడతాయన్నారు. మహనీయులు, పోరాట వీరుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై పెడుతున్న నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన ఠానూ నాయక్ విగ్రహాన్ని కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించాయి. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 12 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్, కళ్యాణ్ నాయక్, తిరుపతి నాయక్,

సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్,గణేష్ నాయక్.

లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు వడ్త్యా దాస్ రాం నాయక్, గోవింద్ నాయక్.

ఏఐబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్, కార్యదర్శి బిస్కి నాయక్.గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కొర్రా శరత్ నాయక్.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు,పద్మ.

ప్రొఫెసర్ శంకర్ నాయక్, ప్రొఫెసర్ ఆర్ చంద్రు నాయక్,

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎం బాల్యా నాయక్, వి రామ్ కుమార్, ఆంగోత్ కృష్ణ నాయక్, ఎస్ కిషన్ నాయక్, ఆర్ పాండు నాయక్, ఎం గోపి నాయక్, హరి, గోర్ బంజారా ఎంప్లాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి శోబన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

అభివందనములతో..
ఆర్ శ్రీరాం నాయక్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ గిరిజన సంఘం

# కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం కొణతాల.






**బూత్ స్థాయి నుంచే పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగాలి.**

అనకాపల్లి, సికె.న్యూస్. ప్రతినిధి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులతో, కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వంచారు. ఈ సమావేశంలో

మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో, ఐక్యతతో ఎన్నికలకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి గవరపాలెం సత్య ఏసీ ఫంక్షన్ హాల్ నందు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధ్యక్షతన కూటమి కుటుంబ సభ్యుల పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు, ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఇతర నాయకులు, పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్వహించిన సమావేశంలో కొణతాల మాట్లాడారు. కూటమి మూడు పార్టీలు పేరుకే వేర్వేరు పార్టీలైనా, ఎన్నికల సమయంలో ఒక కుటుంబంలా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధిష్టానం ఏ పార్టీకి, ఏ అభ్యర్థికి అవకాశం కల్పించినా వ్యక్తిగత అభిప్రాయాలు, ఆశలు పక్కన పెట్టి కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అభ్యర్థులు ఎవరు, ఏ పార్టీకి ఎన్ని స్థానాలు అనే అంశాల పై ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించాలని కొణతాల తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కొణతాల సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తోందన్నారు. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, పరిశ్రమలు, గ్రీన్ హైడ్రోజన్, డేటా సెంటర్లు వంటి పలు కీలక అంశాలను ఆయన ప్రస్తావించారు.

స్థానిక సంస్థలే రాజకీయాలకు బలమైన పునాది అని కొణతాల తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం మాత్రమే కాకుండా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కూటమి సంస్థాగతంగా బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, కార్పొరేటర్, మేయర్ తదితర స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతి వార్డులో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి వార్డు స్థాయి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ కు సంబంధించిన కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు, క్రియాశీలక సభ్యుల వివరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మారిన వార్డు పరిధులు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా బూత్ కమిటీలను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ జాబితా పరిశీలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జనవరి 2026 లో తుది రూపం పొందిన ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకుని ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని తెలిపారు. ఇప్పటి నుంచే బూత్ స్థాయి కార్యాచరణ ప్రారంభిస్తే నోటిఫికేషన్ వెలువడే సమయానికి కూటమి ఎన్నికల యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఖరారైన తర్వాత ప్రచారానికి లభించే సమయం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు క్షేత్రస్థాయి పని ఎంతో కీలకమన్నారు.

ఎవరు అభ్యర్థి అన్నది తర్వాతి విషయం, కూటమి గెలుపే మనందరి ప్రధాన లక్ష్యం అన్నారు. ఒకే మాట, ఒకే బాటతో బూత్ స్థాయి నుంచి పనిచేస్తే స్థానిక సంస్థల్లో బలమైన పునాది నిర్మించగలం అని కొణతాల రామకృష్ణ స్పష్టం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పరస్పర సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సమష్టిగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం పరిధి కూటమి నాయకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక.

అనకాపల్లి, సికె.న్యూస్. ప్రతినిధి :పెద్దిరాజుపేట ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ (కొండ మాస్టర్ బడి) 1990.91 బ్యాచ్ ఆదివారం రోటరీ కళ్యాణ మండపంలో ఆత్మీ కలయిక ఘనంగా జరిగింది. నేటికీ 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న హైస్కూల్లో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ తాము చదువుకున్న స్కూలు పాత జ్ఞాపకాలను నెరవేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తమతో పాటు చదువుకున్న వారి వివిధ శాఖల ఉద్యోగాల్లో, వ్యాపారవేత్తలుగా, ఉన్నత పదవుల్లో ఉండడం పట్ల ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ తమ కుటుంబ సభ్యుల వివరాలను తెలియ పరుచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

ఎ కసన్నా, ఎస్ చంద్రశేఖర్, ఏ రాజేష్, ఆర్ తుకారం, ఎల్ రామకృష్ణ, పి దయ భాస్కర్, షేక్ రఫీ, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బొండా జగన్ కు సామాజిక వర్గాల వెన్నుదన్ను.

**99 వ వార్డు జగన్ కు కేటాయించాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి.**



గాజువాక, సికె.న్యూస్. ప్రతినిధి రానున్న గ్రేటర్ ఎన్నికల్లో 99 వ వార్డు నుంచి మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాధం(జగన్)కే అవకాశం కల్పించాలని వార్డుకి చెందిన అనేక సామాజిక వర్గాల నేతలు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కోరారు. ఈ మేరకు జగన్ ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులు వడ్లపూడి నుంచి ర్యాలీగా బయలుదేరి పాత గాజువాక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాను కలిశారు. టీడీపీ అంటే ఎనలేని అభిమానం, గౌరవం కలిగిన జగన్ కు మరోసారి పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఎనలేని అభివృద్ధి చేసారని, అందులోనూ కూటమి అధికారం లోకి వచ్చాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు ప్రోత్సాహంతో వార్డులో ప్రధానగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ (నాలుగు ఎకరాల యాభై సెంట్లు లో గ్రౌండ్), ప్రధాన గెడ్డ, వడ్లపూడి నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఇరువైపులా ఫుట్ పాత్, బి.టి రోడ్డు, స్మశానంను ఒక పార్క్ లాగా అభివృద్ధి, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. వార్డుని అభివృద్ధి చేయాలన్న, అక్కడి సామాజిక వర్గాలకు అన్ని విధాలా న్యాయం జరగాలన్నా అది జగన్ తోనే సాధ్యమని, ఆయన వెంట అంతా సమిష్టిగా ఉంటూ పార్టీ బలోపేతానికి ఎన్నికల్లో విజయానికి పూర్తిగా సహకారాన్ని అందిస్తామని తెలిపారు. వినతిని పరిశీలించి 99 వ వార్డు నుంచి పోటీ చేసేశీదుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, ప్రగడ దానయ్య, కాండ్రేగుల శ్రీనివాస నాయుడు, పావాడ వెంకటరమణమూర్తి, పి. పెంటయ్య, వడ్లపూడి గ్రామ పెద్దలు కన్నం రెడ్డి తాత నాయుడు, మింది గోవింద ద్రోణాద్రి అప్పలనాడు, వై భాస్కర్ రావు, గెద్దాడ రాంబాబు, బొండా పైడిరాజు మైసర్ల సత్యనారాయణ, ఈర్ల దేముడు, దుగ్గపు రాజేంద్రప్రసాద్, పోతల కృష్ణ, బొడ్డా ప్రకాష్, శ్రీరామ్ మూర్తి, గండిమాన కనకరాజు, మైసర్ల సత్యనారాయణ, కోరుకొండ చంటి, కాదా సూరిబాబు, దాలయ్య, శ్రీనివాసరావు, రుక్మిణి, వర్రె అప్పారావు, కర్రి నాగరాజు, జాన్ రమేష్, సారిపల్లి అరుణ్ కిరణ్, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, తుట్టా పైడిరాజు, వై. నాగేశ్వర రావు, సన్యాసిరావు, ఆదినారాయణ, సుందర్ సునీల్, నీటికాయల సన్యాసిరావు, సూర్యనారాయణ, మింది రాజు, మింది పేరయ్య,పోలరాజు, వీసీఎస్ రాంబాబు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ పందిరిరాట మహోత్సవం.





అనకాపల్లి, సికె.న్యూస్. ప్రతినిధి గవరపాలెంలో శతకం పట్టు కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం దుర్గా దేవి శరన్నవరాత్రిలు సందర్భంగా ఆలయ అర్చకులు కే హరినారాయణ ఆధ్వర్యంలో ఆలయం వద్ద పందిరిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ రాట పూజలో పి.వెంకట అప్పారావు, వాణి దంపతులు, బుద్ధ సంతోష్, హేమ దంపతులు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ప్రస్తుత ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది వలే ఈ ఏడాది కూడా దేవీ నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు. అనంతరం నూతన ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు దాడి జయవీర్, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కర్రి సన్యాసి నాయుడు, భీమర శెట్టి వరాహ నూకరాజు పాల్గొన్నారు. నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా కొణతాల మురళీకృష్ణ, నూతనడైరెక్టర్లుగా సూరిశెట్టి శ్రీను, దూల ప్రసాదు, కాండ్రేగుల బుజ్జి, సూరిశెట్టి గణేష్, పెంటకోట మధు,విల్లూరి ఫణి, యాళ్ల శ్రీనివాసరావు, దాడి నాగభూషణం, కొయిలాడ నాగ గణేష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో, గౌరీ పరమేశ్వరి కమిటీ సభ్యులు, ప్రజా టెంట్ హౌస్, మరిడిమాంబ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# 'ఆదర్శకుటుంబం' వేరే లెవెల్

'దాదాపుగా 20ఏళ్ల తర్వాత త్రివిక్రమ్‌తో కలిసి పనిచేశాను. తను రచన చేసిన నువ్వునాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలు క్లాసిక్ లవ్‌స్టోరీలుగా నిలిచాయి. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత నాకోసం అద్భుతమైన కథను తెచ్చారు త్రివిక్రమ్. ఇందులో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. ఊహించని ట్విస్టులుంటాయి. ట్రీట్మెంట్ కొత్తగా ఉంటుంది. 'ఆదర్శకుటుంబ' మామూలు కుటుంబం కాదు. ఇది వేరే లెవెల్. త్రివిక్రమ్ అద్భుతంగా హ్యాండిల్ చేశారు. మీరు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని అగ్ర కథానాయకుడు వెంకటేశ్ నమ్మకం వెలిబుచ్చారు. ఆయన హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47 --ాఖ 47'. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈసినిమాలోని తొలి పాట 'నారాయణమ్మ..'ను మేకర్స్ విడుదల చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో వెంకటేశ్ మాట్లాడారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ 'వెంకటేశ్‌గారి 'పవిత్రబంధం' సినిమాతో నా సినీప్రయాణం మొదలైంది. 'నువ్వునాకు నచ్చావ్'తో మా బంధం బలపడింది. అందుకే ఆయనకు నేనెప్పుడూ కృతజ్ఞుడినై ఉంటా. ఈ పాట రామజోగయ్య అద్భుతంగా రాస్తే, అంతే అద్భుతంగా తమన్ స్వరపరిచారు. వెంకటేశ్‌గారితోపాటు శ్రీనిధిశెట్టి, డింపుల్ హయాతి, నివేద పేతురాజ్ పాటకు అందాన్ని తెచ్చారు. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుంది' అని తెలిపారు.

# రామాయణ దృశ్యమాలిక



ఎన్నిమార్లు విన్నా.. ఎన్నిసార్లు కన్నా.. తనివితీరని పుణ్యగాథ 'రామాయణం'. అది మన దేశ సంపద. మన అస్తిత్వానికి ప్రతీక. అందుకే.. ఎన్నిసార్లు తెరకెక్కినా ఈ దృశ్యకావ్యాన్ని చూసేందుకు జనం సిద్ధంగానే ఉంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో దాదాపు 3వేల కోట్ల భారీ నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా 'రామాయణం' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈచిత్రంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణబ్రహ్మగా 'కేజీఎఫ్'ఫేం యశ్ కనిపించనున్నారు. తొలి భాగం దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈసినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఆదివారం ఈ సినిమా నుంచి రెండు పోస్టర్లను విడుదల చేశారు. అందులో తొలి పోస్టర్ సీతారామలక్ష్మణులది కాగా, రెండో పోస్టర్ రావణబ్రహ్మది. వనవాసకాలంలో సీతాలక్ష్మణ సమేతంగా ధనుర్బాణాలతో కనిపిస్తున్న రామచంద్రమూర్తిని తొలిపోస్టర్‌లో చూడొచ్చు. రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇక సర్వాలంకారభూషితుడైన రావణబ్రహ్మగా యశ్‌ని రెండో పోస్టర్‌లో చూడొచ్చు. మహాశక్తివంతుడు, బ్రహ్మజ్ఞాని, లంకాధీశుడైన రావణుడ్ని ఈ పోస్టర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఇందులో రావణపత్ని మండోదరిగా కాజల్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఆ రోజే నిజమైన డాటర్స్ డే



"ఆడవాళ్లకు నిజమైన స్వాతంత్ర్యం అంటే నేను నమ్మేది ఏంటంటే... ఒక ఆడపిల్ల రాత్రి పూట ఒంటరిగా నడవగలిగిన రోజు, చీకటి పడ్డాక పార్కులో కూర్చోగలిగిన రోజు, తనకు నచ్చిన దుస్తులు ధరించగలిగిన రోజు, ఎలాంటి భయం లేకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించగలిగిన రోజు, అలానే పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అని ఆలోచించని రోజు... నిజమైన 'డాటర్స్ డే'. ఆ రోజునే మనం నిజమైన డాటర్స్ డేని జరుపుకోవాలి" అని కృతీ సనన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆదివారం 'డాటర్స్ డే'ని పురస్కరించుకుని ఆమె ఈ విధంగా అన్నారు. ఇంకా సమాజంలో ఆడపిల్లల భద్రత గురించి ఆమె షేర్ చేసుకున్న కొన్ని విషయాలు ఈ విధంగా... "మీ కూతురు మీకు ఫోన్ చేసి 'నన్ను కొందరు పురుషులు వెంబడిస్తున్నట్లు అనిపిస్తోంది' అని చెబుతున్నట్లు ఊహించుకోండి, రాత్రిపూట ఒంటరిగా నడుస్తూ, భయంతో వెనక్కి తిరిగి చూసుకోవడం... ఇంటికి చేరేలోపే మీ కూతురి ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోవడం... ఇలాంటి పరిస్థితులను ఒక్కసారి ఊహించుకుని చూడండి... వీటి గురించి లోతుగా ఆలోచించండి. అప్పుడు మన ఆడపిల్ల భద్రత లేని సమాజంలో ఉన్న విషయం ఇంకా బాగా అర్థం అవుతుంది. ఆడపిల్ల ఇంటికి క్షేమంగా చేరిన తర్వాత కుటుంబ సభ్యులకు 'నేను ఇంటికి వచ్చేశాను' అని ఫోన్ చేసి చెప్పాల్సిన అవసరం లేని రోజు రావాలి. అలాంటి సురక్షితమైన ప్రపంచాన్ని కూతుళ్లకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆడపిల్ల బయటకు వెళ్లినప్పుడు లైవ్ లొకేషన్ షేర్ చేయడం, పెప్పర్ స్ప్రే వెంట తీసుకెళ్లడం, నడవడానికి బదులుగా క్యాబ్ బుక్ చేసుకోవడం, కేవలం సేఫ్‌గా భావించడం కోసం ఎవరికైనా ఫోన్ చేయడం... ఇవన్నీ కూడా తన జీవనశైలిలో భాగం చేసుకునేలా మనమే ఆమెను బలవంతం చేశాం" అంటూ కృతీ సనన్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. కృతి చెప్పినది అక్షరాలా నిజం అని కొందరు, ఆడపిల్లల భద్రత విషయంలో ప్రపంచం చాలా మారాలని కొందరు నెటిజన్లు స్పందించారు.

# ప్రేమతో కూడిన హృదయం



తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్'. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రచారాన్ని మేకర్స్ వేగవంతం చేశారు. తాజాగా ఇందులో కీలకపాత్ర పోషిస్తున్న జరీనా వహాబ్ ఫస్ట్‌లుక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'ప్రేమతో కూడిన హృదయం.. పోరాటాలతో నిండిన జీవితం' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పొందుపరచిన క్యాప్షన్ జరీనా వహాబ్ పాత్రపై, ఈ సినిమా కథపై ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె జుబైదాగా కనిపించనున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా, దునియా విజయ్ విలన్‌గా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రానికి కెమెరా: సామ్ కె.నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: పూరీ జగన్నాథ్, చార్మీకౌర్, జె.బి.నారాయణ్‌రావు కొండ్రోళ్ల, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.